తెలంగాణ ప్రభుత్వం

# పౌరసరఫరాల శాఖ కార్యాలయం

సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన : తేదీ : 09.11.2018

# తెలంగాణలో ధాన్యం కొనుగోలు విధానం భేష్

## కేంద్ర ప్రభుత్వ ఆహార, పౌరసరఫరాల జాయింట్ సెక్రటరీ

## శ్రీ ప్రమోద్ కుమార్ తివారీ

తెలంగాణ రాష్ట్రంలో ధాన్య సేకరణ విధానం బాగుందని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందని కేంద్ర ప్రభుత్వ ఆహార, పౌరసరఫరాల జాయింట్ సెక్రటరీ శ్రీ ప్రమోద్ కుమార్ తివారీ అన్నారు. ముఖ్యంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి దీనికి సంబంధించిన చెల్లింపులను ఆన్‌లైన్ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేసే విధానాన్ని ప్రశంసించారు.

తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించేందుకు శ్రీ ప్రమోద్ తివారీ శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. పాలమాకులలోని ఐకేపీ, సిద్దిపేటలోని ఏఎంసీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. సిద్దిపేటలో రెండు రేషన్ షాపులను సందర్శించారు.

ఈ సందర్భంగా తివారీగారు ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపులు, మద్దతు ధరకు సంబంధించి రైతులతో ముచ్చటించారు. కొనుగోలు కేంద్రాలకు వస్తే కనీస మద్దతు ధర లభిస్తుందని ఈ సందర్భంగా రైతులు పేర్కొన్నారు. అలాగే రేషన్ లబ్ధిదారులతోను మాట్లాడారు.

రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్న తీరు బాగుందని ఈ సందర్భంగా తివారీగారు వ్యాఖ్యానించారు.

ఈ ఏడాది ఖరీఫ్‌లో 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్ తివారీ గారికి వివరించారు. ఇందు కోసం 3233 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

2016-17లో 10.88 లక్షల మంది రైతుల నుంచి 53.69 లక్షల మెట్రిక్ టన్నులు, 2017-18లో 10.77 లక్షల మంది రైతుల నుంచి 53.99 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఈ మొత్తం కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు రూ. 16,655 కోట్లను ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాలోకి జమచేశామని వివరించారు.

**నోట్ :** 1) సిద్దిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆహార, పౌరసరఫరాల జాయింట్ సెక్రటరీ శ్రీ ప్రమోద్ కుమార్ తివారీ, తెలంగాణ పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్.

2) సిద్దిపేటలోని రేషన్ దుకాణంను సందర్శించిన శ్రీ ప్రమోద్ కుమార్ తివారీ. చిత్రంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ శ్రీ అకున్ సబర్వాల్.

---

పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది.